# దశమాశ్వాసము

శ్రీమద్హృదయాంకుర పృథివ్యాపస్తేజోవాయురాకాశాది చరాచర భూతసృష్టి నిర్మాణ సంరక్ష శిక్షాదక్షులైన, సమస్త ప్రశస్త కల్యాణ భాజనులైన, శ్రౌతస్మార్త నిత్యకర్మా నుష్ఠాన క్రియాతంత్ర జ్ఞాన వ్యవహారహేతు భూతాత్మకులైన, సాంద్ర సింధువులైన, బ్రహ్మాయు నిర్మాణ ప్రమాణజ్ఞులైన , సమన్వితేంద్ర సప్తఋషి గ్రహనక్షత్ర దేవ దైత్యమానుషాది పంచభూతాత్మక విశ్వప్రతిష్ఠాపనా చార్యులైన, సకల గుణగణాలంకార లక్షణ లక్షితులైన, మత్స్య కూర్మవరాహ నారసింహ వామన రామ రామ రామశ్చ బౌద్ధ కల్కి కృష్ణాద్యవతార మూర్తులైన మణిగణఖచిత కూర్మ సింహాసనాధిష్ఠాన ప్రాజ్య సామ్రాజ్య ధురంధరులైన, అనంత లక్షణ లక్షిణ గుణగణ శ్రేష్ఠులైన సురగరు డోరగ యక్షరాక్షస కిన్నర కింపురుష సిద్ధ విద్యాధర మహాసేవ్యమాన పాదారవిందులైన, చతుర్దశ భువనాది ప్రత్యుత్థాన నిత్యాభ్యుదయంబై విశేషులైన చండమార్తాండ మండల నివాసులైన, శుక్లబీజ జ్యోతిర్బీజ తేజోవిరాజితులైన, పరబ్రహ్మమూర్తులైన, నిరంతర వైకుంఠులైన, నిత్య సత్య విలాస కైలాసులైన శుభలక్ష్మీ సమేతులైన సనకసనందన సనత్కుమార శుక శౌనక జనకజప్రముఖ సేవకమనోహర అరవింద సందోహ నిష్యంద మకరంద పానాసక్త చిత్తమిళిందమిళితాయమానులైన, హిరణ్యాక్ష హిరణ్యకశ్యప రావణ కుంభకర్ణాది దనుజభంజన చతుర్విధోపాయపరులైన అపభ్రంశాభ్రతేజో మూర్తులైన, జలాభ్యుదయ విజయనగర సంపూజ్య రాజ్యాభిషేక పరబ్రహ్మ కల్పానుకల్ప నిరంతరానంత తపో నిష్ఠాగరిష్ఠులైన, శాశ్వత విశ్వరూపులైన రాజశ్రీ వీరధర్మరాజు లయ్యవార్ల కుమార వీరధర్మజునిచేత వ్రాయించిన నమ్మిక నిరూపం. శుక్ల సంవత్సరమునకు ప్రతినామమైన భార్గవ నామ సంవత్సర వైశాఖ శుద్ధ ఒలు సోమవారంనాడు ధనుర్లగ్నం పుష్యమీనక్షత్రములో ప్రథమ పాదమందు సూర్య మండలాన నుంచి అనేక దివ్యభూషణాలు ధరించుక దివ్యరథ మెక్కి సకల దేవతలు సకల మునులు రథగజ తురగంబుల నెక్కి కొలువగాను, అప్సరః స్త్రీలు ఆడగాను, గంధర్వులు పాడగాను, కిన్నర కింపురష సిద్ధ విద్యాధర ప్రముఖులు సేవిస్తూ రాగాను, వైశాఖశుద్ధ ౧లు కొలువు పాకకు వచ్చి అక్కడనుంచి అహోబిళానకు వచ్చి



సప్తమినాడు సూర్యనందికి వచ్చేము. ఇందుకు నమ్మిక యేమంటిరా యన మఖ నక్షత్రానకు అగ్బరిగుర్రాలు తుంగభద్ర నీళ్ళుతాగినదే మొదలుగాను ప్రజాక్షయ మయ్యేదే గుర్తు. కృష్ణనిర్యాణం మొదలుకొని ౪౬౯౯ యేండ్లకు కలి రూపనాశన మయ్యాని. ప్రజోత్పత్తి సంవత్సర ఆశ్వయుజ బ౧౧లు నాడు కృష్ణనిర్యాణం. ప్రజోత్పత్తి సంవత్సరాననే పట్టాభిషిక్తులయ్యేము. వికారి మూడేసి విష్ణునామముల మీద వేంచేసి ఆరుమూళ్ళు పద్దెనిమిది అగుమీదటను ఉద్భవ మయ్యేము. అగ్బరిగుర్రాలు తుంగభద్ర నీళ్ళు తాగినదే మొదలుగాను మూడుదినాలకు వచ్చేము. మూడు దినాలు అనగా మూడు ఏండ్లు, మూడు నెలలకు ఈ తీరున ఇచ్చిన రూపం మొదలు పూర్వమందు అయోనిసంభవులమై అత్రిమహామునుల కుమారులమైన దత్తాత్రేయుల పేరు గలిగి ఆత్రేయగోత్ర ప్రసిద్ధులమై మహామునులతోడ పుణ్య ప్రదేశములయందు అనేక బ్రహ్మ కల్పాలు తపస్సు చేసి బనగాని పల్లెకు వచ్చి ఆయా ప్రదేశంబున యాభైమూడు ఏండ్లు తపస్సు చేసి అందుండి వైకుంఠానకుం బోయి లక్ష్మీదేవికి మ్రొక్కి మాధవస్వామికి సేవచేసి చతుర్విధముక్తులు గైకొని అందుండి వై కుంఠ సమీపంబున అనేక బ్రహ్మకల్పాలు రాజ్యము చేసి ప్రథమావతారమెత్తి, ఆనందాశ్రమములకు శిష్యుండనై అనేక బ్రహ్మకల్పాలు తపస్సు చేసి రెండో అవతారమెత్తి, ఆనందాశ్రమాలకు శిష్యుండనై అనేక బ్రహ్మ కల్పాలు తపస్సు జేసి మూడో అవతారమెత్తి, ఆనందాశ్రమములకు శిష్యుండనై నాలుగో అవతారమెత్తి, ఆనందాశ్రమములకు శిష్యుండనై అనేక బ్రహ్మ కల్పాలు తపస్సు చేసి అయిదో అవతారమెత్తి, ఆనందాశ్రమములకు శిష్యుండనై అనేక బ్రహ్మకల్పాలు తపస్సు చేసి ఆరో అవతారమెత్తి , ఆనందాశ్రమములకు శిష్యుండనై అనేక బ్రహ్మకల్పాలు తపస్సుచేసి ఏడో అవతారమున, ఆనందాశ్రమములకు శిష్యుండనై అనేక బ్రహ్మకల్పాలు తపస్సు జేసి యెనిమిదో అవతారమున, ఆనందాశ్రమమున అనేక బ్రహ్మకల్పాలు తపస్సు చేసి తొమ్మిదో అవతారమున, ఆనందాశ్రమములకు శిష్యుండనై అనేక బ్రహ్మకల్పాలు తపస్సు చేసి పదో అవతారమెత్తి, ఆనందా శ్రమములకు శిష్యుండనై అనేక ఏండ్లు తపస్సుచేసి పదకొండో అవతారం, మనుష్యావతారం, బనగాని పల్లెలో ఇరవై అయిదు ఏండ్లు తపస్సు చేసి నాభక్తులకు భూతభవిషద్వర్త మానాలు తెలుపుచూ అన్నాజికి ప్రతినామమైన వెంకటాద్రికి కుమార